సూర్య నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 27 అక్టోబర్ 2024 | పేజీలు 8




### కన్సల్టేటివ్ కమిటీ ఫర్ ఎక్స్టర్నల్

# ఎఫైర్స్ సభ్యుడిగా ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. మరో అరుదైన ఘనతను సాధించారు. ఇప్పటికే పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ఆయన.. మరో కేంద్ర కమిటీలో స్థానం సంపాదించారు. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ ఛైర్మన్‌గా ఏర్పాటైన కన్సల్టేటివ్ కమిటీ ఫర్ ఎక్స్టర్నల్ ఎఫైర్స్ సభ్యుడిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కమిటీలో లోక్‌సభ నుంచి 10 మంది ఎంపీలు, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ఎన్నికవగా.. తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాత్రమే స్థానం సంపాదించారు. ఈ కమిటీ విదేశాంగ విధానాలు, కార్యక్రమాలు, పథకాలపై చర్చిస్తుంది. విదేశీ వ్యవహారాల బలోపేతంలో తనవంతు పాత్ర పోషిస్తుంది. తనపై నమ్మకంతో ఇంతపెద్ద బాధ్యతను అప్పగించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై చూపిన నమ్మకాన్ని తాను ఎప్పటికీ నిలబెట్టుకుంటానని, ఇప్పుడు తనకు అప్పగించిన కొత్త బాధ్యతలను నెరవేర్చడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

- కార్యకర్తలుగా చేరి నాయకులుగా ఎదగండి
- కార్యకర్తలే టీడీపీ బలం
- టీడీపీ సభ్యత్వం స్వీకరించడం గర్వంగా ఫీలవుతున్నాను
- సభ్యత్వ నమోదులో కోవూరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపండి
- లోకేష్ బాబు చొరవతోనే రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు బీమా పెంపు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



# టీడీపీతోనే.. కార్యకర్తల సంక్షేమం సాధ్యం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కార్యకర్తల త్యాగాల ఫలితంగానే 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తనయులు అర్జున్ రెడ్డిల తరుపున ఆమె పార్టీ శాశ్వత సభ్యత్వానికి దరఖాస్తు చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. స్వర్గీయ నందమూరి



తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన 42 ఏళ్ల తరువాత కూడా పార్టీ సుస్థిరంగా ఉందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్ధతే కారణమన్నారు. కార్యకర్తల సంక్షేమానికి సంబంధించి భారతదేశంలో రాజకీయ పార్టీలకు టీడీపీ రోల్‌మోడల్ లాంటిదన్నారు.

కార్యకర్తలకు గుర్తింపు

-మిగతా 2లో



# వైసీపీ హయాంలో ఇసుక దోపిడీ !

### మీడియా సమావేశంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

**నెల్లూరు /నవాబుపేట, మేజర్‌న్యూస్ :** పేదలకు ఉచితంగా ఇసుకను ఇస్తుంటే మీకెందుకు కడుపు మంట అని టీడీపీ రాష్ట ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి ప్రశ్నిస్తూ.. నెల్లూరు నగరంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ అమ్మఒడి అని చెప్పిన జగన్, ఇంటికి ఒక్కరికే ఇచ్చిన విషయం వైసీపీ నేతలకు గుర్తు లేదా ? ఏడాదికి 15 వేలు అని చెప్పి.. మొదటి ఏడాది 14 వేలు, తర్వాత ఏడాది 13 వేలు ఇచ్చి.. చివరి సంవత్సరం ఎగ్గొట్టేశాడన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ కూడా ఇవ్వకపోవడంతో విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలు ఇప్పటికి కూడా టీసీలు ఇవ్వలేదన్నారు. వైసీపీ నేతలు అబద్దాలు చెప్పుకుని బతుకుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం కన్నా.. మా హయాంలోనే సామాన్యులకు ఇసుక ఫ్రీగా దొరుకుతుందన్నారు. ఉచితంగా ఇసుకను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మాదేనన్నారు. వైసీపీ హయాంలో ఇసుకను దోచుకున్నారని, రూ.కోట్ల ప్రకృతి సంపదను కొల్లగొట్టారన్నారు. వైసీపీ హయాంలో 5 వేలకు దొరికే ఇసుక.. ఇప్పుడు రూ.1000లకే వస్తోందన్నారు. మీలాగా మేం కేసులు పెట్టాలనుకుంటే.. ఒక్క వైసీపీ నేత కూడా రోడ్డు మీదకు వచ్చే ధైర్యం చేయడన్నారు. నిరుపేదల కడుపునింపే అన్నా క్యాంటీన్‌ను వైసీపీ మూసేస్తే.. మా ప్రభుత్వం రాగానే తిరిగి ప్రారంభించామన్నారు. వైసీపీ ఇక అధికారంలోకి రాదని గ్రహించిన ఆ పార్టీ నేతలు, మా ప్రభుత్వంపై కావాలనే బురద చల్లుతున్నారన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన పేరుతో విద్యార్థులను మోసం చేసి ఒక్కొక్కరికి జగన్ రూ.50 వేలు బాకీ పడ్డారన్నారు. ప్రజలకు మంచి చేయాలని సీఎం చంద్రబాబు పరితపిస్తుంటే.. వైసీపీ నేతలకు అది నచ్చడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో

-మిగతా 2లో

### ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు

# నెలకొల్పడమే ముఖ్య ఉద్దేశం



- జిల్లా ఎస్పీ కృష్ణకాంత్
- ఓపెన్ హౌస్‌లో పాల్గొన్న 800 మంది స్కూలు విద్యార్థులు

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీస్ అమర వీరుల వారోత్సవాలను పురస్కరించుకొని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం పోలీసులు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పడమే ముఖ్య ఉద్దేశమన్నారు. శనివారం పోలీస్ గ్రౌండ్‌లో

-మిగతా 2లో

### బాలల హక్కులను పరిరక్షించే బాధ్యత

# ఉపాధ్యాయులదే

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి



**నెల్లూరు విద్య/కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రేపటి ప్రపంచానికి నిపుణులైన మానవ వనరులను అందించే క్రమంలో బాలల హక్కులను పరిరక్షించే ప్రధాన భూమిక ఉపాధ్యాయులదేనని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో బాలల హక్కుల పరిరక్షణ అమలు జరుగుతున్న తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత డీఈఓ బాలాజీరావు, ఆర్ఐఓ శ్రీనివాసులు, సమగ్ర శిక్ష ఏపీఓ ఉషారాణి తోడురాగా కమిషన్ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానవ వనరులను నైపుణ్యంతో కూడిన మానవ వనరులుగా తీర్చిదిద్ది రేపటి ప్రపంచానికి అందించే గురుతర భాద్యత

-మిగతా 2లో



# స్కానింగ్ కేంద్రాల తనిఖీ

**నెల్లూరు / నవాబుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్కానింగ్ కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ఆదేశాలు మేరకు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని జిల్లా నోడల్ అధికారిని డాక్టర్ ఉమామహేశ్వరి, జిల్లా మాస్ మీడియా అధికారి జిల్లా ప్రోగ్రాం అధికారి కనకరత్నంలు శిరీష స్కానింగ్ కేంద్రం, రత్నసాయి డయాగ్నోస్టిక్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్కానింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న పలు రికార్డులు, నివేదికలు ఫాం-ఎఫ్‌లను అధికారులు తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాధి

-మిగతా 2లో

# క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాను క్షయ (టీబీ) రహిత జిల్లాగా చేయడానికి వైద్య ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి టీబీ ఫోరం సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మన దేశంలో 2025 నాటికి టీబీ నివారించడంతో పాటు ఒక్క మరణం జరగకూడదనే విజన్‌తో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. టీబీ వ్యాధి గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ప్రజలు రెండు వారాలు మించి జ్వరము, దగ్గు ఉన్నవారు తప్పనిసరిగా కళ్లి పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఆశా వర్కర్లు, గ్రామీణ ప్రాంతాలలో ఏఎన్ఎంలు కళ్ళే శాంపిల్స్ తీసే టప్పుడు జాగ్రత్తగా నాణ్యమైన శాంపిల్స్ తీయాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు వుండే ప్రాంతాలలో, వసతి గృహాలు, పాఠశాలలలో ఉండేవారికి టీబీ పరీక్షలపై దృష్టి పెట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ముందుగా జిల్లా క్షయ నివారణా అధికారి ఖాదర్ వలి జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో 64 శాతం బీసీజీ టీకాలు వేసి మన జిల్లా ముందంజలో ఉన్నామన్నారు. క్షయ లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రతి టీబీ పేషెంట్‌కు ట్రీట్మెంట్ కాలంలో నెలకు రూ.500 అందజేస్తున్నామన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులకు టీబీ కళ్ళే పరీక్షలు చేయించాలని ఆయన సూచించారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు ఎక్కువ మంది ఒకే చోట ఉండడం వల్ల టీబీ వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అక్కడ కూడా వైద్య పరీక్షలు చేయాలని ఆయన చెప్పారు. డాక్టర్ భవాని మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు కళ్లి పరీక్షలు పద్ధతి ప్రకారం తీసే విధంగా శిక్షణ ఇవ్వాలని ఆమె తెలియజేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కోఆర్డినేటర్ రమేష్‌నాథ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పడమే ముఖ్య ఉద్దేశం

(మొదటి పేజీ తరువాయి)



దాదాపు 800 మంది స్కూల్ విద్యార్థులు ఓపెన్ హౌస్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు, చిన్నారులతో సరదాగా ముచ్చటించి ఆయుధాలు, పరికరాల పనితీరు, పోలీసు శాఖకు సంబంధించిన పలు విషయాలపై స్వయంగా అవగాహన కల్పించారు. స్నిఫర్ డాగ్ స్వీటీ, ట్రాకర్ డాగ్ రాక్సీ చేసిన స్క్వాడ్ విన్యాసాలు, గౌరవ వందనం ఆసక్తిగా తిలకించి, పలు సందేహాలను నివృత్తి చేసుకున్న విద్యార్థులు, ప్రజలు చేసుకున్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసుశాఖ ఉపయోగించే ఆయుధాలు, బాంబ్ డిస్పోజల్ టీం పరికరాలు, డ్రోన్లు, డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, ట్రాఫిక్ విభాగం, కమ్యూనికేషన్ ఎక్యుపిమెంట్ వాడే విధానం, విపత్తుల సమయాలలో పోలీసువారు కమ్యూనికేషన్ చేసే తీరుని విపులంగా ఎస్పీ వివరించారు. విధి నిర్వ హణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను వివరించి, అందరూ మంచి ప్రవర్తనతో జీవించాలని, మంచి లక్ష్యంతో ఉన్నత స్థాయికు ఎదిగి, ప్రజలకు సేవలందించాలని, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. అలాగే వారోత్సవ కార్యక్రమాలు పిల్లలకి ఎంతగానో ఉపయోగపడి, భవిష్యత్తులో వారు కూడా ఎంతో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడి, ప్రజాసేవలో ముందుండి నడవడానికి ఉపయోగపడతాయన్నారు. బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ వాహనం, 207 వజ్ర వాహనం, మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, రాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, ట్రాఫిక్ విభాగం, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, సెల్ జామర్ వాహనాల గురించి, పనిచేయు విధానం గురించి విద్యార్థులకు, ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, జి.మునిరాజు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీతో పాటు నెల్లూరు నగరం, రూరల్ డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించే బాధ్యత ఉపాధ్యాయులదే




(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులదని, ఈ క్రమంలో బాలల హక్కులను పరిరక్షించే ప్రధాన భూమిక వారిదేనన్నారు. పిల్లలను ఒత్తిడికి గురి చేయకుండా చదువుతోపాటు క్రీడలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంపొందించే విధంగా తయారు చేయాలన్నారు. మార్కులు కానీ, మరేతర విషయాల్లో పిల్లలను ఇతరులతో పోల్చకుండా కేవలం వారి వారి వ్యక్తిగత సామర్థ్యాల మేరకు రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. చిన్న వయసులోనే చదువుల ఒత్తిడికి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పిల్లలను చూస్తున్నామన్నారు. చదువుంటే కేవలం ఇంజనీరు, డాక్టరు మాత్రమే కాదని, ఇతర అనేక రంగాల్లో మంచి మంచి అవకాశాలు ఉన్నాయని, స్కూల్ వయసులోనే పిల్లలకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో కంప్లైంట్ బాక్స్ లను కేవలం అలంకారప్రాయంగా కాకుండా పిల్లలందరికి తెలిసేవిధంగా బహిరంగంగా ఉంచాలన్నారు. కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయడంపై ఉపాధ్యాయులు తప్పుగా భావించరాదని, పిల్లల సమస్యలను వెలుగులోకి తెచ్చే ఏకైక సాధనమన్నారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల ప్రభావం, మొబైల్ ప్రభావం పిల్లలపై అధికంగా ఉందని, దాంతో బాలికలపై అత్యాచార సంఘటనలు చోటు చేసుకుంటు న్నాయన్నారు. మొబైల్ ప్రభావం పిల్లలపై గణనీయంగా తగ్గించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ప్రహరీ క్లబ్‌లను ఏర్పాటు చేయడమే కాకుండా, ఆచరణాత్మకంగా ఉండాలన్నారు. అలాగే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కలిగించాలన్నారు. పాఠశాలలోని పిల్లలందరూ మన పిల్లలే అనే భావనతో ఉండి, ఫ్రెండ్లీ టీచర్ కాన్సెప్టును అభివృద్ధి చేయాలన్నారు. ప్రతి నెల పేరెంట్స్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు తప్పనిసరన్నారు. అదేవిధంగా ప్రభుత్వ హాస్టల్స్‌లో యోగాను నేర్పించడం నెల్లూరు జిల్లా నుండే శ్రీకారం చుట్టామన్నారు. సమావేశంలో సమగ్రశిక్ష ప్రాజెక్ట్ ఆఫీసరు డాక్టర్ సీహెచ్ ఉషారాణి, నెల్లూరు జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి మధుబాబు, గురుకులం జిల్లా కన్వీనర్ జయలక్ష్మి, వివిధ డివిజన్ల డిప్యూటీ విద్యాశాఖాధికారులు, సీడీపీఓ సురేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సమతతో పాటు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రిన్సిపాళ్ళు, హెడ్మాష్టర్లు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో ఇసుక దోపిడీ !

(మొదటి పేజీ తరువాయి)

ట్రాక్టర్ ఇసుక రూ.15 వేలకు వైసీపీ నేతలు అమ్ముకుంటే, ఇప్పుడు కేవలం 1500లకే ఇసుక అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. నాలుగు నెలల తర్వాత బయటకు వచ్చిన వైసీపీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కక్ష సాధిస్తుందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. తాము కక్షపూరితంగా వ్యవహరించి ఉంటే.. వైసీపీ నాయకుడు ఇంటి నుంచి బయటికి రావడానికి కూడా భయపడేవాడన్నారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో దివాలా తీసిందని విమర్శించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకొని ప్రవర్తించాలంటూ హితవు పలికారు. సమావేశంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, కువ్వారపు బాలాజీ, అంచూరి శ్రీనివాసులు నాయుడు, జహీర్, మొయుద్దీన్, కేపీ చౌదరి, తంబీ సుజన్, నారాయణరెడ్డి, సుధా తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే కార్యకర్తల సంక్షేమం సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

కార్డుతో పాటు ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు తెలుగుదేశం పార్టీ కల్పించడం చూశాకే దేశంలోని మిగతా పార్టీలు టీడీపీని ఫాలో అవుతున్నాయన్నారు. ప్రతి నాయకుడు ప్రత్యేక చొరవ తీసుకొని తెలుగుదేశం పార్టీ విధి విధానాలు ప్రజలకు వివరించి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నలుగురు ఓటర్లలో ఒకరు తెలుగుదేశం పార్టీ సభ్యుడు కావాలన్నది పార్టీ విధానం కాగా కోవూరులో మాత్రం ప్రతి ముగ్గురు ఓటర్లకు ఒకరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం స్వీకరించేలా నాయకులు కృషి చేయాలన్నారు. తెలుగుదేశం సభ్యత్వం నమోదులో కోవూరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలని ఆమె నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కష్టాల్లో ఉన్న పార్టీ క్యాడర్‌ను ఆదుకునేందుకై కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ బాబుదేనన్నారు. గతంలో 2 లక్షలున్న ప్రమాద బీమాను 5 లక్షలకు పెంచడమే కాకుండా కార్యకర్తల పిల్లలకు చదువు, కుటుంబ సభ్యులకు వైద్యం, ఉపాధి లాంటి సౌకర్యాలు కల్పించే రాజకీయ పార్టీ దేశంలో మరేదైనా ఉందా అన్నారు. సభ్యత్వ నమోదు ద్వారా టీడీపీని బలోపేతం చేయాలనుకుంటున్న చంద్రబాబుకు అండగా నిలవాల్సిన అవసరం ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ.. వీపీఆర్ దంపతుల రాక టీడీపీకి శుభపరిణామమన్నారు. దాతృత్వం, మానవతా విలువలతో నిస్వార్థ రాజకీయాలు చేసే వీపీఆర్ దంపతులకు అండగా నిలిచి, అటు నెల్లూరు పార్లమెంట్ పరిధిలోనూ.. ఇటు కోవూరు నియోజకవర్గంలోను పార్టీని బలోపేతం దిశగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు చెముకుల కృష్ణచైతన్య, శేఖర్‌రెడ్డి, బుచ్చి రూరల్, అర్బన్ టీడీపీ అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవీ శేషయ్య, కోవూరు టీడీపీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, ఇందుకూ రుపేట టీడీపీ అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, రాష్ట్ర బీసీ సాధికారి క అధ్యక్షులు పీఎల్ రావు, బుచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టీడీపీ నాయకులు చెంచు కిషోర్, వెంకట రమణమ్మ, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, భూలోక విజయకుమార్, జెట్టి రాజ గోపాల్‌రెడ్డి, జెట్టి మదన్‌మోహన్‌రెడ్డి, మైనారిటీ నాయకులు జమీర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ కేంద్రాల తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)



నిరోధక టీకాల అధికారిని, జిల్లా నోడల్ అధికారిని డాక్టర్ ఉమామహేశ్వరి స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులను ఎట్టి పరిస్థితులలోను లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, అతిక్రమిస్తే గర్భస్థ లింగ నిర్ధారణ నిషేద చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరల పట్టిక ప్రదర్శించాలని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం పరిధిలో స్కానింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న యజమాన్యాన్ని డాక్టర్ ఉమామహేశ్వరి అభినందించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం, నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. స్కానింగ్ పరీక్షలు నిర్వహించిన ప్రతి గర్భిణీ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, సంబంధిత నెలవారి నివేదికలను ప్రతి నెల 2లోపు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని డెమో విభాగంలో సమర్పించాల్సిందిగా ఆదేశించారు. సకాలంలో నెల వారి నివేదికలను సమర్పించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో హెల్త్ ఎడ్యుకేటర్ అశోక్ ఉన్నారు.

# నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం




కందుకూరు, మేజర్‌న్యూస్ : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే ఇంటూరి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ముందుగా పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు లక్ష రూపాయలతో పార్టీ శాశ్వత సభ్యత్వ కార్డును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదగా స్వీకరించారు. కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పొడపాటి మల్లికార్జున, కాకుమని బసవేశ్వరరావు లక్ష రూపాయలతో తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు కార్డును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, పార్టీ మీద అభిమానంతో శాశ్వత సభ్యత్వం స్వీకరించిన ముగ్గురిని ఎమ్మెల్యే అభినందించడం జరిగింది. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, గద్దం మాలకొండయ్య, పొడపాటి మహేష్, మురారి శెట్టి సుధీర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో సభ్యత్వంలో సత్తా చాటాలి : ఎమ్మెల్యే కావ్య



కావలి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో సభ్యత్వ నమోదులో కార్యక్రమంలో భాగంగా శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి వేద రవిచంద్రతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీని ఇచ్చి మంచి తీర్పును ఇచ్చారని కావలి నియోజక వర్గం వర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పేద రవిచంద్ర యాదవ్ తెలిపారు. శనివారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బీద రవిచంద్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి బీద రవిచంద్ర యాదవ్ జీవితకాల సభ్యత్వం తీసుకొని చెరొక లక్ష రూపాయలు చెల్లించారు. అలాగే పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు నియోజకవర్గం అధ్యక్షులు రాజ్ కుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర లీగల్సే ఉపాధ్యక్షులు పోట్లూరు

**కావ్యతో కలిసి కనక పట్టణంగా రూపురేఖలు మారుద్దాం : బీదా రవిచంద్ర**

శ్రీనివాసులు, నియోజకవర్గం అధ్యక్షులు కోట రమేష్ సీనియర్ టిడిపి నాయకులు తిరువీధి ప్రసాద్ అందరూ కూడా జీవితకాల సభ్యత్వం తీసుకొని లక్ష రూపాయలు చెల్లించారు. కావలి శాసనసభ్యులు కావలి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ అరాచక విధ్వంస పాలనకు చమర గీతం పాడింది పార్టీ కార్యకర్తలేనని కొనియాడారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం టీడీపీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం లాంచనంగా ప్రారంభించడం జరిగిందని, అలాగే కావలిలో తెలుగు తమ్ముళ్ళ మధ్య ప్రారంభించడం జరిగిందని తెలిపారు. లక్షకు పైగా టీడీపీ సభ్యత్వాలు నమోదు కార్యక్రమం కార్యకర్తలకు పేద, బడుగు, బలహీన వర్గాలకు సభ్యత్వం లభించేలా నాయకులు చూడాలని తెలిపారు. బీద రవిచంద్ర సహకారంతో నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. లక్షకు పైగా సభ్యత్వాలు చేసి అగ్రగామిగా నిలుద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 5లక్షల ఆర్థికసాయం



నెల్లూరు, మేజర్‌న్యూస్ : కోవూరు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం కార్యకర్త నిక్కుదల నాగేశ్వరరావు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. వైద్యం అందించాలంటే 25 లక్షలు అవసరమవుతోందని డాక్టర్లు చెప్పారు. అసలే పేద కుటుంబం. దిక్కు తోచని పరిస్థితులలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆశ్రయించారు నాగేశ్వర రావు కుటుంబ సభ్యులు. బాధితుల సమస్యను సావధానంగా విన్న ప్రశాంతిరెడ్డి విషయాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. తమవంతు సహాయంగా వేమిరెడ్డి దంపతులు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 5లక్షల ఆర్థిక సహాయం అందించారు. వైద్య అవసరాల కోసం ఆ డబ్బులు సరిపోవని చెన్నైలోని అపోలో డాక్టర్లు తెలిపారు. మానవతా దృక్పధంతో స్పందించిన వేమిరెడ్డి దంపతులు టీడీపీ కార్యకర్త అనారోగ్య విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబుని ఒప్పించి 8లక్షల రూపాయలకు లెటర్ ఆఫ్ క్రెడిట్ అప్రూవల్ సాధించారు. తన భర్త అనారోగ్య సమస్య పై మానవతా దృక్పధంతో స్పందించి చెన్నై అపోలో హాస్పిటల్ వైద్య సేవలు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులకు టీడీపీ కార్యకర్త నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు 30, 31వ డివిజన్లలో నీటికి అంతరాయం

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 30డివిజన్ సత్యనారాయణపురం నందు ఉన్న వాటర్ ట్యాంక్ పంపింగ్ స్టేషన్ నందు పైప్ డ్యామేజ్ కారణంగా, మోటార్లకు అత్యవసర పరిస్థితిలో మరమ్మత్తులు చేయవలసిన కారణంగా నేడు (27-10-2024) 30వ డివిజన్‌లోని ఒంద్వూరు కాలనీ, మంజులమ్మ కాలనీ, రవిచంద్ర గిరిజన కాలనీ, వైయస్సార్ నగర్, మిథుల నగర్, కొత్తూరు, చంద్రబాబు నగర్, అదేవిధంగా 31వ డివిజన్‌లోని అక్కచెరువుపాడు, కీచ్చరగుంట, శ్రీలంక కాలనీ, రామకోటయ్య నగర్, బుజబుజ నెల్లూరు ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కార్పొరేషన్ డిఈ ప్రసాద్ తెలియజేశారు. కనుక స్థానిక ప్రజలు తమ దగ్గర ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాల్సిందిగా ఈ సందర్భంగా కోరుతున్నారు.

## రీ సర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

▶ రాపూరు తహసీల్దార్ లక్ష్మి నరసింహం




రాపూరు, మేజర్‌న్యూస్ : మండలంలో నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను తహశీల్దార్ లక్ష్మి నరసింహం కోరారు. ఈ మేరకు శనివారం నెల్లెపల్లి పంచాయితీలోని వెలుగోను గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటి వరకూ ఎనిమిది పంచాయితీల్లో సభలు నిర్వహించగా ప్రజల నుండి వివిధ రకాల సమస్యల మీద తొంభై వరకు అర్జీలు వచ్చాయన్నారు. వాటికి పదిహేను రోజుల్లోగా పరిష్కారం చూపించవలసిందిగా క్రింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎక్కువగా జాయింట్ ఆస్తుల విభజన, సరిహద్దుల వివాదాలు, ఆస్తుల మార్పిడికి సంభందించిన ఫిర్యాదులు వచ్చాయన్నారు. నవంబర్ 14 తేదీ లోపు ఇరవై రెండు పంచాయితీల్లో సభలు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్య ఏర్పాటు చేస్తున్న బ్రాందీ షాపులు

● బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : సీపీఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి వీఆర్సీ సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి ప్రజలు అభ్యంతరం పెట్టిన బడి, గుడి, ప్రార్థన మందిరాలు పరిసరాలలో బ్రాంది షాపులను పెట్టొద్దు అని సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మహిళలపై దాడులు అత్యాచారాలు మెజారిటీ శాతం మద్యం మత్తులోనే జరిగాయని గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. అటువంటి మద్యాన్ని ఇళ్ల మధ్యకు తీసుకువచ్చి పెట్టడం మహిళలపై దాడులను ప్రోత్సహించడమేనని అన్నారు. బాధితుల పక్షాన నిలబడి సిపిఎం చివరి వరకు పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు, కార్యదర్శులు, పార్టీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీడీవోని కలిసిన సర్పంచ్ వెంకారెడ్డి

జలదంకి, మేజర్‌న్యూస్ : ఇటీవల నూతనంగా జలదంకి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మయ్యను శనివారం గోపన్న పాలెం సర్పంచ్ గండు వెంకా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు.

# సభ్యత్వ భీమా కార్యకర్తలకు భీమా : ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వింజమూరు, కలిగిరి మండలాలలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ముందుగా వింజమూరు మండలం వెలమ బజార్, కలిగిరి మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని స్థానిక నాయకులు, కార్యకర్తలతో సభ్యత్వం రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వ నమోదు అనేది ఒక బృహత్తర కార్యమని, ఈరోజు నుండి ప్రారంభం అవుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని, రాష్ట్ర సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరడం ఒక వరంగా భావించాలని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పడినటువంటి తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకొని భాగస్వామ్యం కావాలని కేవలం 100 రూపాయలతో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 10వేల రూపాయల మట్టి ఖర్చులను, 5లక్షల బీమా సౌకర్యమును కల్పించిన ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ప్రతి గ్రామంలో ఒక పండుగ వాతావరణంగా ఈ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించాలని అన్ని మండలాల నాయకులను, కార్యకర్తలను కోరారు.

### ప్రతి డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణకు..

# అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నాం : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు స్వచ్ఛ నెల్లూరు సాకారానికై నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నామని, అందులో భాగంగా ప్రతిరోజూ ఇంటింటి చెత్త సేకరణతో పాటుగా అన్ని డ్రైను కాలువలలో పూడికతీత పనులు, మురుగు తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సూర్యతేజ తెలిపారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం నాడు స్థానిక 45వ డివిజన్ వేదం వారి అగ్రహారం, మిలటరీ కాలనీ, కొండాయపాలెం, రంగానాయకుల పేట, బ్రహ్మానందపురం, గాంధీ గిరిజన కాలనీ, కపాడిపాలెం, సంతపేట మార్కెట్టు ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైను కాలువల పూడికతీత పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలంతా బాధ్యతగా భావించి వ్యర్థాలను నిర్దేశించిన చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ముగ్గుల పోటీలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** (ప్రపంచ శిలీంద్ర రోజు) సందర్భంగా మైక్రోబియల్ సొసైటీ ఆఫ్ ఇండియా, బయోటెక్నాలజీ విభాగం సంయుక్తంగా విద్యార్థులకు (శిలీంద్ర) అవశ్యకత అనే అంశంపై ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు విద్యార్థులు వేసిన రంగురంగుల ముగ్గులను తిలకించి విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని సృజనాత్మకను వెలికితీయటానికి ఈ తరహా పోటీలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు కూడా వారి ప్రతిభాపాటవాలను చూపించటానికి ఇటువంటి పోటీలు ఒక మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. శిలీంధ్రాలు వాటి ఆవిర్భావం, నిర్మాణం, అవి ఎలా వృద్ధి చెందుతాయో పర్యావరణంలో వాటి ప్రాముఖ్యతను, మానవజాతికి అవి ఎలా ఉపయోగపడతాయో చక్కగా అర్థవంతమైన రీతిలో ముగ్గుల రూపంలో తెలియజేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మైక్రో బయాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా విశ్వవిద్యాలయ సమన్వయకర్తలైన డాక్టర్ జి మేరీ సందీప, డాక్టర్ ఉదయ శంకర్ అల్లం ను ప్రత్యేకంగా అభినందించారు. సీనియర్ ఆచార్యులైన ఆచార్య జి.విజయనంద్ కుమార్ బాబు మాట్లాడుతూ.. బయోటెక్నాలజీ విభాగం టీచింగ్, పరిశోధనలే కాకుండా ఇటువంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుకు చదువుపై ఆసక్తి కలిగే విధంగా కోర్స్ వర్క్ ను డిజైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఏడాది బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీకు సంబంధించిన వివిధ జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యమైన దినాలను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సెలబ్రేట్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత, ప్రొఫెసర్ జి.విజయనందకుమార్ బాబు, డాక్టర్ కె.విద్యా ప్రభాకర్, డాక్టర్ జి.విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ ఏ.ప్రవీణ్ కుమార్, డాక్టర్ పి.అనిల్ కుమార్, బయోటెక్నాలజీ మైక్రో బయాలజీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 10 పరీక్షల ఫీజు పాఠశాల లాగిన్ ద్వారా మాత్రమే చెల్లించాలి : డీఈఓ బాలాజీ రావు



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి ఏప్రిల్ సంబంధించిన పరీక్షల ఫీజు ఆన్లైన్ ద్వారా పాఠశాల లాగిన్ ద్వారా మాత్రమే ఫీజు చెల్లించాలని జిల్లా విద్యా శాఖ అధికారి బాలాజీ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈనెల 28వ తేదీ నుండి ఆన్‌లైన్ ద్వారా www.bse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా పాఠశాల లాగిన్ ద్వారా మాత్రమే ఫీజు చెల్లించాలని పరీక్ష ఫీజుతోపాటు ఒకేషనల్, మైగ్రేషన్ కొరకు కూడా ఆన్‌లైన్ ద్వారానే www.bse.ap.gov.in వెబ్‌సైట్ నందు ఫీజు చెల్లించాలని ఆయన సూచించారు. రెగ్యులర్ అభ్యర్థులకు అన్ని సబ్జెక్టులకు రూ.125/మూడు సబ్జెక్టులకు పైన రూ.125/ మూడు సబ్జెక్టుల వరకు రూ.110/-లు ఒకేషనల్ అభ్యర్థులకు అదనంగా రూ 60/-లు అండర్ గ్రాడ్యుయేట్ కాండేట్స్‌కు రూ.300/-లు మైగ్రేషన్ సర్టిఫికెట్ కొరకు రూ.80/లు చొప్పున చెల్లించాలని, ప్రధానోపాధ్యాయులు ఫీజు చెల్లించుటకు అపరాధ రుసుము లేకుండా నవంబర్ 11వ తేదీ వరకు అవకాశం కలదని, అపరాధ రుసుము యాభై రూపాయలతో నవంబర్ 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు చెల్లించవచ్చునని, రూ.200/ రూపాయల అపరాధ రుసుముతో నవంబర్ 19వతేదీ నుండి 25వతేదీ వరకు చెల్లించవచ్చునని, రూ.500/అపరాధ రుసుముతో నవంబర్ 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు చెల్లించవచ్చునని ఆయన సూచించారు. ఆన్లైన్లో అన్ని డాక్యుమెంట్లతో నామినల్ రోల్స్ సమర్పించుటకు ఈనెల 28వ తేదీ నుండి నవంబర్ 11 వరకు అవకాశం కలదని ప్రధానోపాధ్యాయులు గమనించవలసిందిగా ఆయన కోరారు. మరింత సమాచారం, వివరాల కొరకు ప్రభుత్వ పరీక్షల అధికారిక వెబ్‌సైట్ www.bse.ap.gov.in వెబ్‌సైట్ నందు గాని అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షల విభాగం నెల్లూరు నందు గాని సంప్రదించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు శనివారం తెలిపారు.

## రెవిన్యూ గ్రామ సభకు అర్జీల వెల్లువ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కేశవరం పంచాయతీలో శనివారం జరిగిన రెవెన్యూ గ్రామ సభకు రైతుల వద్ద నుంచి అర్జీలు వెల్లువలా వచ్చాయి. రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. సర్పంచ్ రావిప్రసాద్ నాయుడు అధ్యక్షతన జరిగింది. గత ప్రభుత్వంలో రీ సర్వేలో కొందరికి పాస్ పుస్తకాలు రాగా, విస్తీర్ణంలో తేడాలు వచ్చాయి. వీటి అన్నిటిని పరిష్కారం కోరుతూ రైతుల వద్ద నుంచి అధికారులకు అర్జీలు అందాయి. ఎక్కువ భాగం తాము సాగు చేసుకుంటున్న పొలాలకు పట్టాలు ఇవ్వాలంటూ అర్జీలు అందజేశారు. కావలి ఆర్డిఓ వంశీకృష్ణ ఈ కార్యక్రమానికి అనుకోని అతిథిలా హాజరయ్యారు. ఎస్ఆర్ పురం కండ్రిక కు చెందిన రైతులు తాము కుంట పోరంబోకును సాగు చేసుకుంటు న్నామని పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని ఆర్డిఓకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు, డిప్యూటీ తహసిల్దార్ జూలియా భాయ్, రీ సర్వే డిటి శ్యాంసన్, మండల సర్వేయర్ శోభన్ బాబు, వీఆర్వో గిరిధర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఆ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్ర మైన ఏఎస్ పేట పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎస్ పేట ఎస్ఐ ఏ సైదులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో సేవలను వివరించారు. అలాగే స్టేషన్‌లోని రిసెప్షన్ గదిని వైర్లెస్ సెట్ తదితర వాటిని విద్యార్థులకు చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పండగలా టీడీపీ సభ్యత్వ నమోదు : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయ పాళెంలోని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన సభ్య త్వ నమోదు కార్యక్రమానికి నాయకులు, కార్య కర్తలు భారీగా తరలివచ్చారు. ప్రతి కార్యకర్త, అభిమాని సభ్యత్వం తీసుకోవాలని సోమిరెడ్డి పిలుపునిచ్చారు. రూ.100తో టీడీపీ సాధారణ సభ్యత్వం పొందితే గౌరవంతో పాటు బీమా సౌక ర్యం, ఆసక్తి కలిగిన వారు రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వం కూడా తీసుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 21న సాగునీటి సంఘా ల ఎన్నికలు జరగబోతు న్నాయి. ఆ వెంటనే డిస్ట్రి బ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీల ఎన్నికలు జరుగుతాయి. ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు కూడా ఆరేడు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. వైసీపీ పాలనలో జరిగినన్ని నేరాలు.. ఘోరాలు చరిత్రలో జరగలేదు. ప్రజల ను బ్లాక్ మెయిలింగ్ చేసి జీవితకాలం వారికి బానిసలుగా బతకాలనే ఉద్దేశంతో ల్యాండ్ టైటి లింగ్ యాక్ట్ తెచ్చారు. దుర్మార్గమైన ఆ యాక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసింది. ఎవరూ కోరని రీసర్వేను వైసీపీ పాల నలో చేపట్టి రెవెన్యూ రికార్డులను తప్పుల తడకగా మార్చారు. ఆ తప్పులను సరిదిద్దడానికి మా ప్రభుత్వం ఊరూరా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది. ఐదేళ్లుగా పశు సంపదను కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఇప్పు డు మళ్లీ ఊరూరా పశు వైద్య శిబిరాలు నిర్వ హించి మేకలు, గొర్రెలు, పొట్టేళ్లు తదితర పశు వులకు వేలాది విలువైన మందులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. 90శాతం సబ్సిడీపై గోకు లాలు, మినీ గోకులాలను మంజూరు చేస్తున్నామ ని, దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మహి ళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారం భిస్తున్నా మన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని మా ప్రభుత్వం అమలు చేయబో తోంది. ఇరిగేషన్‌లో చేపట్టబోతున్న ఓ అండ్ ఎం పనులను రైతులే పొంది పారదర్శకంగా చేయం డి. ఓట్ల కోసం నోరు తెరిస్తే నా తల్లి, నా అక్క, నా చెల్లి, నా అవ్వ, నా తాత, నా అన్న, నా తమ్ముడు అంటూ జగన్మోహన్ రెడ్డి బీరాలు పలి కాడు. ఇప్పుడు డబ్బుల కోసం సొంత తల్లి, చెల్లికే ద్రోహం చేస్తున్నాడు. సరస్వతీ పవర్ కంపెనీ ఆస్తులను 3 భాగాలు చేసి ఒక భాగం జగన్మో హన్‌రెడ్డి, రెండో భాగం షర్మిలకు, మూడో భాగం బాధిత రైతులకు ఇచ్చి సెటిల్ చేసుకోవాలని జగన్మోహన్ రెడ్డికి సూచిస్తున్నామన్నారు.


# సభ్యత్వం తీసుకోండి.. టీడీపీ కార్యకర్తనని ఘనంగా చాటండి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీ చేయని రీతిలో కార్యకర్తల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీది అని చంద్ర మధుసూదన్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన వరి కుంటపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదే శాలు మేరకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమని మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర, బూత్ కన్వీనర్ పొద మాధవ రావు, నల్లగొర్ల వెంగళరావు, మండల ప్రధాన కార్యదర్శి పోలిపోయిన శ్రీకాంత్ యాదవ్‌లు సభ్యత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు వంద రూపాయలు చెల్లించి తొలి సభ్యత్వాన్ని తీసుకున్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీ బలోపేతానికై ఈ సభ్యత్వ కార్యక్రమం తోడ్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా రూ.5లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్య, ఉద్యోగ, వైద్య సదుపాయం అందుతుందని, సహజంగా మరణించిన వ్యక్తికి మట్టి ఖర్చులకు 10వేల రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు. టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా గ్రామపంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించి అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జీ లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ సుంకర రాధాకృష్ణ, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ఆంధ్రా శివరామిరెడ్డి, షేక్ పేరయ్య, చంచల బొజ్జయ్య, పోక మహేష్, గుర్రం గోపి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ లబ్ధిదారుల పూర్తి వివరాలు సేకరించండి

### - అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి విశ్వకర్మ యోచన పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరచాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు. కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం కాల్ సెంటర్ నిర్వహణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. పీఎం విశ్వకర్మ యోజన అనేది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన కేంద్ర రంగ పథకమని తెలిపారు. హస్త కళాకారులతో పాటు చేతి వృత్తిదారులకు మద్దతుగా ఏర్పాటు చేసిన ఈ పథకం ద్వారా సులభతర రుణాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఆధునిక యంత్ర పరికరాలు అందిస్తూనే డిజిటల్ లావాదేవీల కోసం ప్రోత్సాహకాలను అందించనున్నారని వివరించారు. నగర పాలక సంస్థ పరిధిలో అందుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. అందుకు సంబంధించి లబ్ధిదారులను నేరుగా ఫోన్ ద్వారా సంప్రదించి పూర్తి వివరాలు సేకరించాలని అదనపు కమిషనర్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఆర్‌ఓ బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీద మస్తాన్ రావుకు ఘన స్వాగతం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాజ్యసభ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు బీదా మస్తాన్ రావు తెలుగుదేశం పార్టీలో చేరిన తర్వాత మొట్టమొదటిసారి తిరుపతికి విచ్చేస్తున్న సందర్భంగా శనివారం డీవీవ కృష్ణా యాదవ్ యువసేన యూత్ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్, బీదా మస్తాన్ రావుని రేణిగుంట ఎయిర్ పోర్ట్ నందు ఘనంగా ఆహ్వానిస్తూ ఆయనకు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీవీ కృష్ణ యాదవ్ యువసేన యూత్ తిరుపతి నగర విభాగం నాయకులైనటువంటి రాజేష్ రెడ్డి, సురేష్ యాదవ్, గార్లపాటి శ్రీధర్, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనందని కలెక్టర్ కార్యాల యంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలి శారు. కందుకూరు నియోజక వర్గంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో కొన్ని పంచాయ తీలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యంగా వైసీపీ సర్పంచులు ఉన్న కొన్ని పంచాయతీలో శానిటేషన్ చేయకుండా, వీధిలైట్లు, రోడ్లు వేయకుండా అధికారులు అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నాయకులు దుర్వినియో గానికి పాల్పడ్డారని, పంచాయతీలో పనులు చేయకుండా ఎంబుక్ రికార్డ్ చేయించుకుని బిల్లులు విత్ డ్రా చేయించుకుని పంచాయతీ నిధులు దారి మళ్ళించారని ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పంచాయతీ పనులపై సమగ్ర విచారణ జరిపి నిధులను దారి మళ్లించిన అధికారులను, గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన అధికార పార్టీ నాయకుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని ఎమ్మెల్యే కోరారు.

## డ్రోన్ల ద్వారా విస్తృతంగా దోమల నివారణకు చర్యలు : కమిషనర్ సూర్యతేజ




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య సేవలను అందిస్తున్నామని కమిషనర్ సూర్యతేజ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నగరంలోని వివిధ డివిజనుల్లో పారిశుద్ధ్య కార్మికులు చేరలేని ప్రదేశాల్లో డ్రోన్ల సహాయంతో జరుగుతున్న దోమల నివారణ మందు పిచికారీ, ఫాగింగ్ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇరుకు సందులు, ముళ్ళ పొదలు, మురుగునీటి ఖాళీ స్థలాలు, బురద మయమైన చిత్తడి ప్రాంతాలలో కార్మికులు చేరుకోలేరని, అందువల్ల ఆయా ప్రాంతాలు దోమల ఎదుగుదలకు ఆవాసంగా మారుతున్నాయని అలాంటి ప్రదేశాల్లో ఫాగింగ్, దోమల నివారణ మందు పిచికారీ చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మానవ రహిత డ్రోన్లను వినియోగించి దోమల నివారణా చర్యలను తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ప్రయోగాత్మకంగా సంతపేట, ఇందిరా నగర్, బీవీ నగర్ తదితర ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా సేవలను విజయవంతంగా పూర్తి చేయగలిగామని, త్వరలో నగర వ్యాప్తంగా ఇదే తరహా చర్యలు చేపట్టనున్నామని కమిషనర్ తెలిపారు.

# పంట కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టండి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లారైతు సంఘం అధ్యక్ష కార్యద ర్శులు శానువాజ్, గంగపట్నం రమణయ్య, సిపి ఐ సీనియర్ నాయకులు వి.రామరాజులు మాట్లా డుతూ.. నారుమళ్ళకు వెంటనే సోమశిల నుంచి నీరును విడుదల చేయాలంటే జిల్లాలోని పంట కాలువలు అన్నిటిని పూడికలు తీయించి మరమ్మ తులు చేపట్టాలన్నారు. సోమశిల రిజర్వాయర్ 63టిఎంసి, కండలేరు రిజర్వాయర్లో 33 టీఎంసీ నీళ్లు ఉన్నాయని, అయితే నవంబర్ నెలలో నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలతోపాటు తుఫాను వచ్చే పరిస్థితులు ఉన్నందున పై నుండి వర్షాల ప్రభావంతో సోమశిలకు నీరు అధికంగా వచ్చి సోమశిల సామర్థ్యం 78 టీఎంసీలకు చేరుకునే అవకాశం ఉన్నందున నీటిని విడుదల చేసిన ఆ నీరు పంట కాలువల లోకి వెళ్లేందుకు అణువుగా లేని పరిస్థితి ఉన్నదని కనుక రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి సోమ శిలను సందర్శించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అయితే అవి కేవలం ఆదేశాలు మాత్రమే ఉన్నాయి తప్ప ఆచరణలో మాత్రం జరగలేదని వారు విమర్శిం చారు. నెల్లూరు జిల్లాలో సుమారు 7లక్షల ఎకరాలు వరిసాగు చేసేందుకు రైతులు ఇప్పటికే నార్లువే సుకు నేందుకు సిద్ధమవుతున్నారు. కనుక ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణం సంబంధిత పనులను వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ పనులు కాలు వల మరమ్మత్తుల కోసం అక్టోబర్ 14వ తేదీ 46కోట్లు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇప్పటివరకు ఎటువంటి పను లు చేపట్టడం లేదని దీనిపైన అధికారులు తగిన పర్యవేక్షణ చేసి వెంటనే సంబంధిత నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేపట్టి పనులు ప్రారం భించినది. ఆయన డిమాండ్ చేశారు. గతంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల పంట చివరి వరకు నీరు అందక రైతులు నష్టపోయిన సంగతి ఆయ న ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలోని పంట కాలువలకు మానిటరింగ్ కమిటీని జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఇరిగేషన్ ఎస్సీ, వ్యవసాయ శాఖ అధికారి సాగునీటి సంఘం అధ్యక్షులు రైతు సంఘాల నాయకులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకునే విధంగా చేయాలని జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు.

# విద్యార్థులకు శుభవార్త చెప్పిన వీఎస్‌యూ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో వైస్ ఛాన్స లర్ ఆచార్య ఎస్.విజయభాస్కర రావు ఆధ్వర్యం లో పత్రిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్.విజయభాస్కర రావు తన పదవీ బాధ్యతలు చేపట్టి వంద రోజులు పూర్తయిన అనుభవాలను పంచుకున్నారు. ఆయ న మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించడం, అధ్యాపకులు, విద్యా ర్థులతో అనేక సమావేశాలు నిర్వహించడం, కళాశాలలను సందర్శించడం వంటి కార్యక్రమా లను చేపట్టినట్లు వివరించారు. ఈ విజయ సాధనలో అన్ని విధాలా సహకరించిన అధ్యాపకు లు, అధ్యాపకేతర సిబ్బంది, మీడియా పాత్రను ప్రశంసించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అందరి సహకారం ఎంతో దోహదం చేస్తున్నట్లు తెలిపారు. అయితే, డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత పొందలేని విద్యార్థులకు చివరి అవకాశం కల్పిస్తున్నామని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్.మధుమతి, పరీక్షల సహాయక నియంత్రణ అధికారి డాక్టర్ పి.సుజాత, డాక్టర్ ఏ.శివ శంకర్ రెడ్డి, డాక్టర్ శ్రీకన్య రావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ సాయి ప్రసాద్ రెడ్డి, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కుమార్, సూపర్నెంట్ జి.రామకృష్ణలు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా కావలి డీపో నుండి ప్రత్యేక బస్సులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా కావలి నుండి వివిధ శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రయాణికులు, భక్తులు కోరిన విధంగా శ్రీశైలం, అరుణాచలం మరియు పంచారామ క్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామంలకు ప్రత్యేక బస్సులను నడుపుతామని అయన అన్నారు. సదరు శైవ క్షేత్రాలను సందర్శించుకోవాలనుకునే భక్తులు ఇతర వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) లేదా ట్రాఫిక్ సూపరింటెండెంట్‌లను 9966009395, 9493913989 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. పై సర్వీస్‌లకు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉంటుందని, కావున కావలి, పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షితంగా, సౌకర్యవంతంగా కార్తీకమాసంలో శైవక్షేత్రాల సందర్శించుకోవాలని డీఎం శ్రీనివాసులు పేర్కొన్నారు.

## బీజేపీ నాయకులు టీడీపీ సభ్యత నమోదు



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు పార్టీ సభ్యత్వం నమో దు కార్యక్రమాన్ని చేపట్టా లని పిలుపునిచ్చారు. ఆ పిలుపుని అందుకుని కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సభ్యత నమోదు కార్యక్రమానికి బీజేపీ యువ మోర్చా నాయకులు డాల్ఫిన్ హోటల్ అధినేత విష్ణువర్ధన్ రెడ్డి కావలి ఎమ్మెల్యే కాగా కృష్ణారెడ్డి చేతుల మీదుగా నమోదు పత్రాన్ని అందుకున్నారు.

## విద్యుత్ వినియోగదారులకు బిగ్ షాక్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదారులకు బిగ్ షాక్ తగలనుంది. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారం ప్రజలపై పడనుంది. 2022-23లో విద్యుత్ కొనుగోలు భారాన్ని వచ్చే నెల నుంచి వసూలు చేసేలా డిస్కంలకు ఈఆర్‌సీ అనుమతి ఇచ్చింది. దాదాపు రూ.6,072.86 కోట్లను ప్రజలే భరించాల్సి ఉంటుంది. యూనిట్‌కు రూ.1.21 చొప్పున 12నెలల పాటు వసూలు చేస్తారు. ఇప్పటివరకు యూనిట్‌కు రూ.1.05 చెల్లించిన ప్రజలు.. తాజా భారంతో కలిపి యూనిట్‌కు రూ.2.26 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

## మద్యం దుకాణాన్ని తొలగించాలని నిరసన



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచా యితీ ఇబ్రహీంపేట మెయిన్ రోడ్డుపై ఉన్న మద్యం దుకాణాన్ని తొలగిం చాలని స్థానిక నాయకులు లేళ్లపల్లి సుధీర్, నాటక రాని భాస్కర్, అహ్మద్ బాష, రవి, విశ్వనాథరావుపేట వార్డు సభ్యులు బొంత సుధీర్, జానకి రామయ్య స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశ్వనాథరావు పేట పంచాయితీ ఇబ్రహీంపేట సెంటర్ మెయిన్ రోడ్డు దగ్గర ఐటిఐ కాలేజీ, దేవాలయం ఉన్నందున ప్రక్కనే బ్రాందీ షాప్ ఉండటంతో విద్యార్థులు, ఆలయానికి వచ్చే భక్తులు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. షాపు ఉండటం కారణంగా రోడ్డుకిరువైపులా బైకులు పార్క్ చేయడం తాగి తూగుతా రోడ్డు పైకి రావడంతో యాక్సి డెంట్లు కూడా జరిగాయని, జిల్లా అధికారులు వెంటనే స్పందించి బ్రాందీ షాపును అక్కడి నుండి మార్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వరద బాధితులకు రెండు లక్షలు విరాళం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలోని కొన్ని ప్రైవేటు పాఠ శాలల యాజమాన్యాలు సేకరించిన విరాళాల చెక్కును బోగోలు మండ లంలోని అక్క రాజు వారి కండ్రికలోని ఎంకేఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మనోహర్ నాయుడు. విశ్వనాథరావుపేట పంచా యితీలో ఉన్న ఎస్ఆర్‌కే ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ గోపిశెట్టి శ్రీహరిబాబు, ముసునూరులోని గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ దామోదర్ నాయుడు, పలు ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు తెలుగు దేశం పార్టీ కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. వరద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులసహాయ నిధికి తమ వంతు చిన్న మొత్తం సహాయాన్ని అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్య క్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు తదితరులు ఉన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని ఆదరించిన సింహాద్రి, భవాని



**బోగోలు, మేజర్‌న్యూస్ :** మతిస్థిమితం లేక ఒంటిమీద బట్టలు లేకుండా బాష తెలియక రోడ్డుమీద తిరుగుతున్న 45 'సం వ్యక్తిని గమనించిన భవాని ఎడ్యుకేషనల్ సొసైటి స్వచ్ఛందసేవా సంస్థ డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు భవానిలు హక్కున చేర్చుకొని బట్టలు ఇచ్చి భోజనం పెట్టి ఆదరించారు. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ.. బిక్షకులకు డబ్బులిచ్చి వారిని చెడు అలవాట్లకు బానిసలు కానివ్వకుండా కడుపునిండా భోజనం బట్టలు ఇచ్చి ఆదుకోవాలన తెలియజేస్తూ మతిస్థిమితం లేని ఇతనికి కౌన్సిలింగ్ ఇచ్చి మంచివ్యక్తిగా తయారు చేసి తన వివరాలు కనుక్కొని తనవారితో కలుపుతామన్నారు.

# రూ.100తో ఐదు లక్షల బీమా

**టీడీపీ జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్రారెడ్డి**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్నవారికి రూ.100 రూపాయలతో ఐదు లక్షల బీమా కల్పించడం జరుగుతుందని జిల్లా టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్రారెడ్డి తెలిపారు. శనివారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు బ్రాహ్మణక్రాక గ్రామంలోని పార్టీ కార్యాలయం నందు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వంటేరు ప్రారంభించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు ఈనెల 26 నుండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు ఈకార్యక్రమం పండగ వాతావర ణంలో నిర్వహించడం జరుగు తుందన్నారు. పాత సభ్యత్వం రెన్యూవల్, కొత్త సభ్యత్వం నమోదు చేసుకోవచ్చున్నారు. 18. సంవత్సరాలు వయస్సు కలిగిన టీడీపీ అభిమానులు, రాష్ట్ర అభివృద్ధి కోరుకునే వారు అందరూ సభ్యత్వం తీసుకోవచ్చున్నారు. సభ్యత్వం నమోదు కొరకు ఓటర్ ఐడి, ఆధార్ నెంబర్, ఫోటో ఫోన్ నెంబర్ తో పాటుసభ్యత్వం నమోదు కోసం 100రూపాయలు చెల్లించాలన్నారు. అదే జీవిత కాల సభ్యత్వం కావాలంటే లక్ష రూపాయలు చెల్లించాలని పేర్కొన్నారు. వాట్సప్ యాప్ ద్వారా గాని, టెలిగ్రామ్ బాట్ ద్వారా గానీ, వెబ్సైట్ ద్వారా గాని సభ్యత్వం నమోదు చేసుకోవచ్చున్నారు. సభ్యత్వం కలిగిన ప్రతీ కుటుం బానికి టీడీపీ భరోసా కల్పిస్తుందన్నారు. యువ నాయ కులు నారా లోకేష్ బాబు కార్య కర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టు కుని 2014 సంవత్సరంలో ప్రమా దవశాత్తు మరణించిన వారికి 2లక్షల ప్రమాదభీమా మొత్తాన్ని 5లక్షలకు పెంచారని తెలిపారు. మట్టి ఖర్చులు కింద పదివేల రూపాయలు ఇస్తారన్నారు. అదే విధంగా సభ్యత్వంతీసుకున్న కుటుంబ సభ్యులకు, ఉపాధి విద్య, వైద్యం, కల్పన కోసం నైపుణ్య శిక్షణను ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జీలు, క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీశ్రేణులు అందరు ముమ్మరంగా పాల్గొని విజయవంతం చేసి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.

## రీ సర్వేలో సమస్యలను పరిష్కరిస్తాం : అధికారులు హామీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రీ సర్వేలో భూముల సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కారం చేస్తామని మండల భూమి కొలతల శాఖ డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు అన్నారు. శనివారం బ్రహ్మదేవి గ్రామ సచివాలయంలో రీ సర్వేలో వచ్చిన భూముల సమస్యలపై దరఖాస్తులు స్వీకరణ పరిష్కార కార్యక్రమం గ్రామసభ నిర్వహించారు. మండల సర్వేయర్ అను రూప్, గ్రామ రెవెన్యూ అధికారులు నారాయణ, నాగరాజు, సహాయక సర్వేయర్ సునీత, అధికార పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రీసర్వేలో సమస్యలు ఎదుర్కొన్న రైతాంగం తమ సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు ఇచ్చి సర్వే కోసం ప్రభుత్వపరమైన చలానా చెల్లించారు. భూముల సమస్యలు పరిష్కరించాలంటూ ఆరు అర్జీలు రైతులు ఇచ్చారు. భూములు విస్తీర్ణం తగ్గిపోవడం, అడంగల్ నందు పేరు నమోదు చేయకపోవడం, భూమి హద్దులు నిర్ణయించిన ఆ భూములకు వెళ్లకుండా పక్క రైతుల అడ్డుకోవడం, రకరకాల సమస్యలపై రైతులు ఇచ్చిన అర్జీలు అధికారులు పరిశీలించారు. నిర్దేశించిన గడువు లోపు సమస్య పరిష్కారం చేసే విధంగా ఫీల్ సర్వేకు వచ్చి పరిష్కారం చూపెడతామని అధికారులు చెప్పడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడారు. సాధ్యమైనంత మేరకు సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులను గౌరవించండి..

**- అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వానం పలకండి**
**- ప్రభుత్వ అధికారులకు ఎంపీపీ గండవరం సుగుణ సూచన**

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజల కొరకు ప్రజల చేత చట్టబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులు గౌరవిస్తూ గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటిస్తూ ఆహ్వానం పలకాలని పార్టీలకు అతీతంగా అధికారులు పనిచేయాలని మండల ఎంపీపీ గండవరం సుగుణ ప్రభుత్వ శాఖల అధికారులకు సూచించారు. శనివారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు మండల సర్వసభ్య సమావేశాన్ని అధికారులు నిర్వహించగా ఈ సభకు ఎంపీపీ అధ్యక్షత వహించారు. జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు చిన్నపరెడ్డి, ఎంపీడీవో నాగమణి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. అజెండాలో రూపొందించిన అన్ని అంశాలపై అధికారులు సమీక్ష చేశారు. అభివృద్ధి, సంక్షేమం తదితర అంశాల పైన చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండవరం మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారని ఈ విషయాన్ని అధికారులు తెలుసుకోవాలన్నారు. వైసీపీ, టీడీపీ, ఇతర పార్టీలు అనే బేధం లేకుండా గౌరవిస్తూ సహకారం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కచ్చితంగా ప్రోటోకాల్ పాటించాలని ఎంపీపీ సూచించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తామని ఎంపీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆలపాక శ్రీనివాసులు,




ప్రతాప్, ఎంపిటిసి సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, షేక్ నవీద్ భాషా, జయలక్ష్మి, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా కోఆర్డినేటర్‌గా ఎన్.సుధీర్ కుమార్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా, డా. ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా కోఆర్డినేటర్‌గా డాక్టర్ ఎన్.సుధీర్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు డా.ఎన్టీఆర్ వైద్య సేవా కేంద్ర కార్యాలయం నుండి శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు వెలువడ్డాయి. శనివారం డాక్టర్ ఎన్.సుధీర్ కుమార్ జిల్లా కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించారు, జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన జిల్లా కో ఆర్డినేటర్‌ను జిల్లా మేనేజర్ టీం లీడర్లు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అర్ద రాత్రి షార్ట్ షార్ట్ సరక్యూట్‌తో ప్రమాదం

- **నగరంలోనీ చిన్నబజారులో సంఘటన**
- **మంటలు ఆర్పిన అగ్నిమాపాక శాఖ**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శుక్రవారం అర్ధరాత్రి సుమారు ఒంటి గంట తర్వాత చిన్న బజారులో నీకోదండ రామస్వామి దేవాలయం ప్రక్కన ఉన్న కరెంటు స్తంభంకు ఉన్న వైర్లు ఒక్క సారిగా తగల బడడంతో స్థానికులు కొందరు మేల్కొని రోడ్డు మీదకు వచ్చి ఫైర్ వారికీ ఫోన్ చేయడంతో వెంటనే చేరుకున్న ఫైర్ ఇంజన్ వెంటనే మంటలు ఆర్పీ పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కొత్త వైర్లు వేసిన విద్యుత్ శాఖ రాత్రి కాలిపోయిన విద్యుత్ వైర్లస్థానంలో శనివారం ఉదయం విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలంను పరిశీలించి స్తంభం కు ఉన్న వైర్లు మార్చారు. రాత్రి షార్ట్ సరక్యూట్ జరిగిందని స్తంభంకు ఉన్న నేట్ కనెక్షన్ వైర్ల తో పాటు విద్యుత్ బోర్డు కూడా కాలిపోయిందని చెప్పారు విద్యుత్ సిబ్బంది. అయితే షార్ట్ సరక్యూట్ అయితే పై నుంచి మంట వస్తుందని కానీ వీడియోలో క్రింద నుంచి మంట కనిపిస్తుందని చర్చ జరిగితుంది.

## టీడీపీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం ప్రారంభం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ సభ్యత్వాల నమోదుకార్యక్రమాన్ని మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశానుసారం మండలంలోని 17 పంచాయతీల్లో టీడీపీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రతి కార్యకర్త రూ.100లు చెల్లించి సభ్యత్వం తీసుకోవాలన్నారు. సభ్యత్వం తీసుకొన్న వారికి రెండేళ్లపాటు అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. అనంతరం పలువురు సభ్యత్వాలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, నరసింహులు, సయ్యద్ జాఫర్ మొహిద్దీన్, నవాజ్, సీహెచ్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలపల్లిలో సీసీ రోడ్లు ప్రారంభం



**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఉయ్యాలపల్లి గ్రామం నందు సీసీ రోడ్లను మండల పార్టీ అధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వరనాయుడు, టీడీపీ నాయకులు సీసీ రోడ్లను టెంకాయకొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ ఆదేశాల మేరకు ప్రారంభోత్సవం చేసామని, అన్ని గ్రామ పంచాయితీలో సీసీ రోడ్లు వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన మాజీ టెస్ట్ బోర్డ్ నెంబర్ చల్లా రఘురామిరెడ్డి, నాలి పెంచలయ్య, బాషా, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## వెలుగు సిబ్బందికి సన్మానం

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల బదిలీపై వెళ్లిన వెలుగు సిబ్బందికి ప్రస్తుత వెలుగు సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. విడవలూరులోని వెలుగు కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన గత ఏపీఎం హరితోపాటు బదిలీపై వెళ్లిన సీసీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకమ్మ, సీసీలు, పొదుపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# కన్ను పడితే.. కబ్జానే.!



- సీజేఎఫ్ఎస్, జలాశయ ముంపు ప్రాంత భూముల కబ్జా జమాయిల్, మినుము పంటల సాగుకు సిద్ధం
- మండలంలో రెచ్చిపోతున్న భూకబ్జాదారులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మెట్ల ప్రాంతమైన ఉదయగిరిలో భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు చదును చేసి సాగుకు సిద్ధమవుతున్నారు. అధికారం ఉన్నా, లేకపోయినా కొందరు ఆక్రమార్కులకు రాజకీయ పలుకుబడి, క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది అండదండలతో జాగా కనిపిస్తే పాగా వేస్తున్నారు. పేదోడు సెంటు భూమి ఆక్రమిస్తే నానా యాడీ చేస్తారు. ఇలాంటివి కనిపించా అంటూ పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. మొన్న మండలంలోని ఆర్లపడియ పంచాయతీలో రాత్రికిరాత్రే యంత్రాల సహాయంతో చదును చేసి భూ అక్రమణకు పాల్పడ్డారు. తాజాగా చౌడేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సీజేఎఫ్ఎస్, గండిపాళెం జలాశయ ముంపు ప్రాంత భూములు సుమారు 100ఎకరాలు చదును చేసి మినుము, జామాయిల్ సాగుకు సిద్ధమవుతున్నారు. సారవంతమైన భూములు మండలంలోని చౌడేపల్లి రెవెన్యూ పరిధిలో భూములు సారవంతంగా ఉంటాయి. ఎర్రమట్టి స్వభావం కలిగిన భూములు కావడంతో మెట్ట పంటల సాగుకు అనువైంది. ఇక్కడ ఎకరా భూమి ధర రూ.లక్షల్లో పలుకుతోంది. ఇటీవల సమృద్ధిగా వర్షాలు కురిశాయి. దీంతో కొందరు అక్రమార్కులకు సీజేఎఫ్ఎస్, గండిపాళెం జలాశయం ముంపు ప్రాంత భూములపై కన్ను పడింది. ఇంకేముంది యంత్రాల సహాయంతో రేయింబవళ్లు కష్టించి యదేచ్ఛగా సుమారు 100ఎకరాల భూమిని ఆక్రమించేందుకు సిద్ధమయ్యారు. భూమిలో ఉన్న చెట్లను తొలగించి సిద్ధం చేశారు. ఏకంగా దున్నకాలు చేపట్టి భూమిని చదును చేశారు. కొంత భూముల్లో మినుము పంట సాగు చేయగా, మరికొంత భూముల్లో జామాయిల్ సాగుకు సిద్ధమవుతున్నారు. ప్రతి ఏడాది ఖరీఫ్ సీజన్లో అక్రమార్కులు భూములను ఆక్రమించడం, సాగు చేయడం పరిపాటిగా మారింది. ఆ క్రమించిన భూములను అధికారులు పట్టించుకపోతే ఏకంగా కంచెలు వేసి దొంగ పట్టాలు సృష్టిస్తున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి సాగు చేస్తున్నా అధికారులకు తెలియక పోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి భూ అక్రమణదారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## చర్యలు చేపడతాం

▸ ఉదయగిరి తహసీల్దార్ సుభద్ర

చౌడేపల్లి గ్రామంలోని సీజేఎస్ఎస్, జలాశయం ముంపు ప్రాంత భూములు ఆక్రమించిన వారిపై చర్యలు చేపడతాం. అక్రమణ విషయం తన దృష్టికి రావడంతో వీఆర్వోలను పరిశీలించాలని ఆదేశించా వారిచ్చే నివేదిక ప్రకారం ఆశ్రమణదారులపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసేలా చర్యలు తీసుకొంటాం.




సూర్య
www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, చేజర్ల, మనుబోలు, కొడవలూరు, బుచ్చి, కోవూరులలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811, 9966 49 71 49


# వైభవంగా శ్రీవారి కల్యాణం

- భక్తులతో కిక్కిరిసిన పెంచలకోన



**రాపూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన పెంచలకోనలోని శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, ఆది లక్ష్మీదేవి, ఆంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నాలుగు గంటలకి అభిషేకం, ఐదు గంటలకు సుప్రభాతం, ఆరు గంటలకు పూలంగి సేవ నిర్వహించారు. పది గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిత్యకల్యాణ మండపంలో కొలువుదీర్చి కల్యాణం చేశారు. రాత్రి స్వామి అమ్మవార్లకు ఊంజల్ సేవ, క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ డిప్యూటీ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్త పీర్ల సోమయ్య యాదవ్, ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు డుమ్మా



▸ ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్పీటీసీ రావెళ్ల రాజేంద్ర

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి మండలాధికారులే కాక, ప్రజా ప్రతినిధులు కూడా డుమ్మా కొట్టడం దారుణమని వరికుంటపాడు జడ్పిటిసి రావెల నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గవదగట్ల వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో అధికారులు ఎంపీటీసీ సభ్యులను బతిమిలాడి, బుజ్జగించి స్వయంగా వెళ్లి తీసుకొని రావటంతో నామమాత్రంగా 12:10 నిమిషాలకు సమావేశం ప్రారంభమైంది. ప్రజా ప్రతినిధులు అనుకుంటే అంతకుమించి మండల స్థాయి అధికారులు తాము ఏమి తక్కువ కాదంటూ సమావేశానికి మొఖం చాటి వేయడంతో జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రధాన శాఖలైన వైద్యం, విద్య, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు అసలు హాజరు కాకపోగా, మరికొన్ని శాఖలకు సంబంధించి కిందిస్థాయి సిబ్బంది హాజరయ్యారు. ముచ్చటగా ముగ్గురు ఎంపీటీసీ సభ్యులు, ముగ్గురు సర్పంచులతో తిరిగి ప్రారంభమైన సమావేశం కాస్త అరగంట సమయంలోనే ముగిసింది. మండలంలో ఎటువంటి సమస్యలు లేనట్లే తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం జరగటం కోసమెరుపు.. ఈ సమావేశంలో జడ్పిటిసి మాట్లాడుతూ.. అనేక పర్యాలు అధికారులు తీరుపై హెచ్చరించిన, పట్టించుకోవడం దారుణమని అలాంటి అధికారులపై ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు. మండల అభివృద్ధిలో, ప్రజా సంక్షేమంలో ప్రధాన భూమిక పోషించే వైద్యం, విద్య, రెవెన్యూ, విద్యుత్‌శాఖ అధికారులే సమావేశానికి రాకపోవటం వారి పనితీరును ఎండగట్ట వచ్చని అన్నారు. గతంలో కూడా వైద్యశాఖ అధికారులను హెచ్చరించిన వారు తీరు మార్చుకోకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ తీరును మార్చుకోకపోతే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, పశు వైద్యాధికారి రాఘవేంద్ర శర్మ, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ బ్రహ్మయ్య, ఈఓఆర్డి ఖాదర్ వలీ, ఏపీవో ఆజం ఖాన్, ఏపీఎం సుధాకర్, హెచ్ఓ జయశ్రీ, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది సీనియర్, జూనియర్ సహాయకులు కొల్లు వెంకటాద్రి, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ ఆలయంలో చోరీ



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వడ్డీపాలెంలో వెలసి ఉన్న పోలేరమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన శనివారం వేకువన స్థానికులు గుర్తించారు. స్థానికులు కథనం మేరకు గ్రామంలో ఉన్న పోలేరమ్మ ఆలయం తలుపులు శనివారం ఉదయాన్నే తీసి ఉండటానికి గుర్తించామన్నారు. దీంతో ఆలయం లోపలికి వెళ్లి చూడగా అమ్మవారికి ఉండవలసిన బంగారు తాళిబొట్టు పూసలు లేని విషయాన్ని గుర్తించామన్నారు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

# మంత్రి ఆనం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరంలో సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన జరగబోవు ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని శాఖల అధికారులతోపాటు, పంచాయతీ సిబ్బందితో సమావేశం జరిగింది. ఆత్మకూరు ఆర్డీవో పావని కార్యక్రమానికి విచ్చేశారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోవు కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేటాయించిన విధులను సక్రమంగా పాటించాలని సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించాలని సూచించారు.

# ఒకటో నెంబర్ కాలువ పూడికతీత



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** బీపీఆర్ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని రామచంద్రపురం, దండిగుంట, వరిణి పంచాయతీల సంబంధించిన ఒకటో నెంబర్ కాలువ పూడిక పనులను వివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా చేపట్టారు. ప్రస్తుతం రబి వరి సాగు పనులు ప్రారంభం కావడంతో రైతుల కష్టాలను గుర్తించిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో కాలువ పూడిక తీత పనులు చేపట్టి రైతులకు ఆసరాగా నిలబడటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.